సూర్య
నేటి దినపత్రిక
18వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,8 మార్చి 2025


## జనసేనలో చేరిన మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు

**-పవన్ కళ్యాణ్ సమక్షంలో కండువా కప్పుకున్న దొరబాబు**



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సమక్షంలో..జనసేన పార్టీలో చేరారు. పిఠాపురానికి చెందినపలువురు నాయకులు,కార్యకర్తలతో కలిసి పిఠాపురం నుండి బయలుదేరి మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లారు.పవన్‌కళ్యాణ్‌సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. అంతకు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ... పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమని, నియోజకవర్గ అభివృద్ధి కొరకే జనసేన పార్టీలో చేరుతున్నాను తప్ప ఎటువంటి పదవులు ఆశించి వెళ్లడం లేదని తెలిపారు.తాను గత 25సంవత్సరాలుగా పిఠాపురం రాజకీయాల్లో ఉన్నానని,రాజకీయాల్లోఉన్నంతకాలం పిఠాపురంనియోజవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమంకొరకు పాటుపడతానని అన్నారు.కాగా పెండెం దొరబాబుకు జనసేనపార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# పేదల ఆర్థిక సాధికారతకు పి4 సర్వే

**- పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లాలో పి-4 సమగ్ర సర్వే ప్రక్రియను పారదర్శక రీతిలో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించి, జిల్లాలో శనివారం నుండి నిర్వహించనున్న పి-4 సర్వే, సాగునీటి ఎద్దడి నుండి రబీ పంటలను కాపాడటం,లాండ్ కన్వర్షన్, మ్యుటేషన్ల ప్రక్రియలో దళారులను అరికట్టడం,లారీరవాణారంగంలో స్వేచ్ఛాయుత వాతా వరణం, కాకినాడ ఎన్టీఆర్ బీచ్ ఫ్రంట్‌లో పరిశుభ్రమైన ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పడం అంశాలలో చేపట్టిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం లేని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టిసిపేషన్ (పి-4) విధానం చేపట్టిందని, ఇందుకు ప్రభుత్వం వద్ద ఇప్పటికే ఉన్న సమాచారాన్ని మరింత సమగ్రపరిచేందుకుపి-4సర్వేను నిర్వహిస్తోంద న్నారు. ఇప్పటికే 10 జిల్లాల్లో ఈ సర్వే ప్రక్రియ జరుగుతుండగా, మిగిలిన జిల్లాల్లో ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం శనివారం నుండి ఈ సర్వే జరుగుతోందన్నారు. పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడం, వారి జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో గల 20శాతం మంది నిరుపేదలను గుర్తించడం ద్వారా పేదరికాన్ని దూరం చేయడం పీ4 సర్వే విధాన లక్ష్యమన్నారు. పి4లక్ష్య సాధనకు ఈ నెల 8నుంచి18 తేదీ వరకు సర్వే చేయాలన్నారు.పేదల అవసరాలను గుర్తించి,వారి సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదం చేస్తుందని కుటుంబాలు ప్రస్తుతం అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా ఇంటి అవసరాలకు అనుగుణంగా సమర్థమైన ప్రణాళికల రూపకల్పనకు వీలవుతుందన్నారు. ఈ సమాచారాన్ని కుటుంబాలకు వివరించి కుటుంబ వివరాలతో పాటు వివిధ సామాజిక, ఆర్థిక పరిమితులతో కచ్చితమైన సమాచారాన్ని యాప్‌లో పొందుపరచిన 27 ప్రశ్నల ద్వారా సేకరించాలని ఆదేశించారు. కుటుంబాలకు ఏవైనా అపోహలు ఉంటే తొలగించి, సర్వేను పదిరోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు.జిల్లాలో తాళ్లరేవు, పిఠాపురం మండలాల్లోని రబీ పంటలకు ఎదురౌతున్న నీటి ఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలను ఆయన వివరించారు. కాలువ ఎగువ ప్రాంతాల్లోని రైతులు వంతుల వారీ విధానానికి కట్టుబడక మోటార్లతో అక్రమంగా నీటిని వాడుకోవడం వల్లే ఈ కృత్రిమ నీటి ఎద్దడి తలెత్తుతున్నట్లు

- తరువాయి 2లో..

## టి.డి.ఆర్. బాండ్ల కుంభకోణంపై విచారణ చేపట్టాలి

**- శాసనసభలో ప్రశ్నించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వ పాలనలో కాకినాడ నియోజకవర్గం నందు ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములపై టీడీఆర్ బాండ్లు మంజూరు చేసి వందలుకోట్ల రూపాయలు దోచు కున్న వారిపై చర్యలు తీసుకోవాలని శాసనసభలో శుక్రవారం కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ప్రశ్నించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో వైసిపి మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములపై టీడీఆర్ బాండ్లు మంజూరు చేయించుకొని వందల కోట్ల రూపాయలను దోచుకున్నాడని, సురేష్ నగర్ మున్సిపల్ పార్క్ స్థలం రెండు ఎకరాలపై టి.డి.ఆర్. బాండ్లు మంజూరు చేసి మరల వాటి విలువను భారీగా పెంచి వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని, అదే విధంగా ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నిర్మాణం పేరుతో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ ప్రైవేటు భూమిపై టిడిఆర్ బాండ్లు మంజూరు చేసి సుమారు 500 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నాడని, రిజిస్ట్రార్ సస్పెండ్ చేయడం, కమిషనర్ను బదిలీ చేయడం తప్ప మంజూరు చేసిన టిడిఆర్ బాండ్లను రద్దు చేయడం గాని, చంద్రశేఖర్ రెడ్డిపైగాని ఎటువంటి చర్యలు తీసుకోవడం జరగలేదని,

- తరువాయి 2లో..

## సూరంపాలెం ప్రాజెక్ట్ నీటి ఎద్దడిని పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**- భూపతి పాలెం ప్రాజెక్టు నుండి సూరంపాలెం ప్రాజెక్టుకు అనుసంధాన నీటి కాలువ మార్గాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**

**- రైతుల కష్టాన్ని తన కష్టంగా భావించిన ఎమ్మెల్యే**

**- కారు మార్గం లేని కారడివిలో కాలినటకన నీటి కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే నెహ్రూ**

**గోకవరం,మేజర్‌న్యూస్ :**నీటిఎద్దడితో వెలవెలబోయిన సూరం పాలెం ప్రాజెక్టును జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డుమెంబర్ జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. గోకవరం మండలంలో సూరంపాలెం ఆయకట్టు పరిధిలోని పంటపొలాలునీటి ఎద్దడితో కటకటలాడు తున్నాయి. ఆరుగాలం పండించిన పంట చేతికొచ్చే సమయానికి నీరు అందకపోవడంతో రైతాంగమంతా ఆవేదనకు గురవడం జరిగింది. స్థానిక రైతాంగ కష్టనష్టాలపై ఎమ్మెల్యే నెహ్రూ స్వయంగా పరిశీలన చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నటువంటి ప్రాజెక్టులను ఆయన పరిశీలించడం జరిగింది. గంగవరం, రంపచోడవరం ఏజెన్సీ మండలాల్లో ఆయన పర్యటించారు.

- తరువాయి 2లో..



## ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచాలి

**-హార్టికల్చర్ గణనీయమైన సాగు విస్తీర్ణం సాధ్యం - కలక్టర్ ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం ప్రతి ఏడాది పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని అప్పుడే పర్యావరణ పరిరక్షణ లక్ష్యం సాధ్యం అవుతుందని జిల్లాకలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, హార్టికల్చర్ క్షేత్ర స్థాయి అధికారులతో 2024-25 లక్ష్య సాధన, 2025-26 లక్ష్యాలుపైయూనిట్ ఇన్చార్జిల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం 30,641 మంది రైతులు సుమారు 46వేల ఎకరాలలక్ష్యంనిర్దేశించగా 37,844 మంది రైతుల ద్వారా 44,200 ఎకరాల సాగువిస్తీర్ణం



చెయడంజరిగిందన్నారు.గతఆర్థిక సంవత్సరం నుంచి ఈఆర్థిక సంవత్సరం వరకూ ఎంత విస్తీర్ణం పెంచ గలిగారో అన్న విషయం ద్వారా మాత్రమే ప్రకృతి వ్యవసాయ దిశగా అడుగులు వేశారో తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయకు మళ్ళడం వల్ల రైతులకి

- తరువాయి 2లో..

# నేషనల్ మజ్దూర్ విస్తృతస్థాయి సమావేశం..



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ విస్తృతస్థాయి సమావేశం ఏలేశ్వరం ఎన్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు రమణరాజు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. శ్రీనివాసరావు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే.శ్రీనివాసరాజు, జోనల్ అధ్యక్షులు డిఎంఆర్ రాజు (జోన్ -2),జోనల్ కార్యదర్శి ఏ.రామారావు (జోన్-2)లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఆర్టీసీ అధికారులు ఉద్యోగులకు విధిస్తున్న అన్యాయమైన, అక్రమ పనిష్మెంట్లను అనుభవిస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యంగా ఏలేశ్వరం డిపో మేనేజర్ టిమ్ డ్రైవర్ ఎస్వీ రమణ ను, కాకినాడ డిపో మేనేజర్, టిమ్ డ్రైవర్ ఆర్ అబ్బులును, 1/2019 సర్కులర్ కు విరుద్ధంగా సస్పెండ్ చేయడం, విసి అండ్ ఎండి ఇచ్చిన ఆదేశాలను పాటించకపోవడం ఏమిటని, ఇంకా ఉద్యోగులు ఇతర డిపోలకు రిలీవింగ్ పేరుతో ఏకపక్షంగా పంపివేయడం, ఆర్టీసీ ఆదాయ వనరుగా ఉన్న డ్రైవర్, కండక్టర్లను ఈపీకే, కేఎంపిఎల్, పేరుతో వేధించడం, సర్కులర్ ఉన్న సిక్కులపై జీతాలు ఇవ్వక నిరాకరించడం, సర్కులర్ ప్రకారం మహిళలకు నెలసరి సెలవులు ఇవ్వకపోవడం ఏమిటని, ఆర్టీసీ అధికారులు సిబ్బందిని మానసికంగా ఒత్తిడికి గురి చేయడం వలన చాలా మంది అనారోగ్యం పాలై చనిపోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ అధికారులు ఈ వేధింపులు ఆపాలని ముఖ్యంగా డ్రైవర్ ఎస్ వి రమణను, డ్రైవర్ ఆర్ అబ్బులు పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేసి, తక్షణమే డ్యూటీ లోకి తీసుకొని పక్షంలో ఈ ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయం తీసుకుంటుందని అవసరమైతే ప్రభుత్వం వద్దకు వెళ్లి సమస్య శాశ్వత పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కార్యదర్శి ఏవి రావు,ఏలేశ్వరం డిపో అధ్యక్షులు కే.కామేశ్వరరావు, కార్యదర్శి కే. త్రిమూర్తులు,కాకినాడ డిపో అధ్యక్షులు గోవిందు,కార్యదర్శి చక్రం,తుని డిపో అధ్యక్షులు ఎమ్మెస్ ఎన్ రాజు,కార్యదర్శి సాయిరాం,ఏలేశ్వరం,కాకినాడ,తుని డ్రైవర్లు,కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

## – డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహచలం సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ ప్రపంచంలోనే పురుషులతో సమానంగా ఉండే విధంగా ప్రపంచ దేశాల్లో మహిళలకు మంచి గుర్తింపు ఉందన్నారు. పురుషులతో మహిళలకు సమాన హక్కులు కల్పించాలని అనేక ఉద్యమాలు గతంలో జరిగాయని, అదేవిధంగా పురుషులతో సమానంగా మహిళలకు హక్కులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని మహిళలు, ప్రస్తుతం చదువుతున్న బాలికలు అన్ని రంగాలలో ముందుండే విధంగా మంచి చదువులు చదవాలని, అందుకు ఐటీడీఏ ఎప్పుడు ప్రోత్సహిస్తుందన్నారు.ప్రతి మహిళ చట్టాలపై అవగాహనకలిగిఉండాలని,అదేవిధంగాఅన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు.గిరిజన ప్రాంతంలోను, మన రాష్ట్రంలో, దేశంలో మంచి మంచి పదవులు మహిళలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రతి మహిళ బాగా చదువుకొని పురుషులతో సమానంగా ఎదగాలన్నారు. ప్రతి మహిళ 20 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల లోపు చదువులు పూర్తయిన తర్వాత పెళ్లిళ్లు చేసుకోవాలని ఆమె అన్నారు. ప్రస్తుతము డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ప్రతిరోజు 10 నుండి 12 గంటల పాటు చదువుపై దృష్టి పెట్టి చదివితే మంచి ఉద్యోగాలు పొందుటకు ఒక గోల్ పెట్టుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పురుషులతో సమానంగా మహిళలకు కొన్ని హక్కులు ప్రభుత్వాలు కల్పించడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో బాలికల చదువు కొరకు ఐటీడీఏ సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని, అదేవిధంగా ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు, ఐసిడిఎస్ అధికారులకు తెలియపరిస్తేవెంటనేచర్యలుచేపట్టడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలకు ప్రోత్సహించినా, అదేవిధంగా బాల్యవివాహాలు జరిపించినా శిక్ష అర్హులవుతారని ఆమె అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా విద్యార్థులతో వాలీబాల్, కోకో, రంగోలి పోటీలు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వసుధ ఆధ్వర్యంలో నిర్వహించి ఈ పోటీలలో నెగ్గిన వారికి బహుమతులు ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ చేతులు మీదుగా సర్టిఫికెట్లు,మెడల్స్ అందజేయడం జరిగింది. అనంతరం ప్రాజెక్ట్ అధికారికి, సబ్‌కలెక్టర్‌కు ప్రపంచమహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారులు కళ్యాణి, చంద్రిక, న్యాయవాది బి.పద్మావతి, కళాశాల అధ్యాపకులు రవికుమార్, వెంకటేష్, చక్రవర్తి, సునీత కళాశాల సిబ్బంది, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆర్థిక సాధికారతకు పి4 సర్వే

మొదటిపేజీ తరువాయి

క్షేత్ర పరిశీలనలో గమనించామని, దీనిని అరికట్టేందుకు కఠినమైన నిర్ణయాలను నిష్పక్షగా అమలు చేస్తున్నామన్నారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఫిషరీస్ అధికారులను క్షేత్ర స్థాయిలో విస్తృతమైన తనిఖీలు నిర్వహించి అక్రమంగా నీరు తరలిస్తున్న మోటార్లను సీజ్ చేయాలని ఆదేశించామని ఆయన తెలిపారు. అలాగే జిల్లాలో రైతులెవరైనా సాగునీటికి సంబంధించి సమస్యలు ఎదుర్కొంటున్నా, నీటి అక్రమ తరలింపు జరుగుతున్నా లోకేషన్ తోపాటు వివరాలను 7993332244 నెంబరు ద్వారా నేరుగా తనకు తెలియజేస్తే తక్షణ చర్యలు గైకొంటామని ఆయన తెలిపారు. జిల్లాలో భూముల మ్యుటేషన్లు, లాండ్ కన్వర్షన్ వంటి సేవల కొరకు ప్రజలు బ్రోకర్లు, మీడియేటర్లను ఆశ్రయించి డబ్బులు పోగొట్టుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఈ సేవల కొరకు అందిన ధరఖాస్తులపై 21 రోజుల నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం ఉంటుందని, ఈ కాలంలో వాటిని తిరస్కరించని పక్షంలో, అవి ఆటోమేటిక్‌గా ఆమోదం పొందుతాయని, ప్రజలు బ్రోకర్లను ఆశ్రయించి వృధాగా డబ్బులు నష్టపోవద్దని ఆయన ప్రజలకను కోరారు. బ్రోకర్ వ్యవస్థ నిర్మూలనకు తహాశిల్దారులు, ఆర్డీఓలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసామన్నారు.

కాకినాడలోని లారీ యజమానులు, పరిశ్రమల మధ్య సరకు రవాణా లావాదేవీలు, చార్జీల అంశాలలో నెలకొన్న అవాంఛనీయ వివాదంపై మాట్లాడుతూ ఇరువర్గాలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ కార్యకలాపాలను నిర్వహించకోవాలని సూచించారు. తాము చెప్పిన రేట్లకే, తమ ద్వారానే సరకు రవాణా జరుపుకోవాలని, బయటి లారీలను పెట్టుకుంటే అడ్డగిస్తామని లారీ యజమానులు పరిశ్రమలను నిర్బంధించడం సరికాదన్నారు. తమకు నచ్చిన సేవలను, నచ్చిన ధరలో వినియోగించు కోవడానికి పరిశ్రమలకు స్వేచ్ఛ ఉందని, దానిని అడ్డగించే చర్యలకు పాల్పడేవారు శిక్షార్హులవుతారని కలెక్టర్ తెలిపారు. కాకినాడ తీరంలోని ఎన్టీఆర్ బీచ్ ఫ్రంట్ ను పునరుద్ధరించి, ప్రజలకు తిరిగి అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలియజేశారు. కొడా ఆధ్వర్యంలో 3.5 కోట్ల నిధులతో ఎన్టీఆర్ బీచ్ ను శుభ్రపరచి మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు, డస్ట్ బిన్లు ఏర్పాటు చేసి, నిర్వహణ, పర్యవేక్షణకు సూపర్ వైజర్, సెక్యూరిటీ గార్డులను నియమిస్తున్నామని ఆయన తెలిపారు. కాకినాడ నగర, జిల్లా ప్రజల ఆహ్లాదం కొరకు కోట్లు వెచ్చించి అందుబాటులోకి తెస్తున్న ఈ బీచ్ ను పరిశుభ్రంగా ఉంచ వలసిన బాధ్యత సందర్శకులపై ఉందని, ఎవరైనా బీచ్‌లో చెత్త వేసి, పరిశుభ్రతను పాడుచేస్తే 500 రూపాయలు జరిమాన విధిస్తామని కలెక్టర్ స్పష్టం చేసారు. అలాగే కాకినాడ తీరం నుండి హోప్ ఐలాండ్ వరకూ బోటింగ్ ఆకర్షణ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు

## టి.డి.ఆర్. బాండ్ల కుంభకోణంపై

# విచారణ చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికైనా టి.డి.ఆర్. బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టి మంజూరు చేసిన బాండ్లను రికవరీ చేసి ప్రజాధనాన్ని దోచుకున్న ద్వారంపూడిపై చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అనేక చోట్ల టీడీఆర్ బాండ్ల పేరుతో కాకినాడ, తణుకు, నెల్లూరు విశాఖపట్నం తదితర ప్రాంతాలలో వైసిపి మాజీ ఎమ్మెల్యేలు వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిపై విజిలెన్స్ మరియు సిఐడి విచారణ చేపట్టడం జరుగుతుందని, త్వరలోనే టిడిఆర్ బాండ్ల కుంభకోణానికి పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## సూరంపాలెం ప్రాజెక్ట్ నీటి ఎద్దడిని పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

మొదటిపేజీ తరువాయి

కారు గాని, ద్విచక్ర వాహనం కూడా వెళ్లలేని, నడవడానికి కూడా ఇబ్బందిగా ఉండే కాలవ మార్గాలను సైతం లెక్కచేయకుండా నీరువచ్చేకాలువ మార్గాలను, వాటి కున్న అడ్డంకులను అన్వేషించారు. సూరంపాలెం రిజర్వాయర్‌కు నీటిని రప్పించే సాధ్యాసాధ్యాలపై ప్రాజెక్ట్ కు సంబంధించిన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ భూపతిపాలెం ప్రాజెక్టు నుండి సూరంపాలెం ప్రాజెక్టుకు 18కిలోమీటర్లు మాత్రమే దూరమని సుమారు నలుగు కోట్ల రూపాయలు వెచ్చించితే సూరంపాలెం రైతాంగానికి ఇబ్బందులు ఉండమన్నారు. ఇదే విషయంపై ఇరిగేషన్ ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందించడం జరుగుతుందన్నారు. భూపతిపాలెం ఫేజ్-2 పూర్తి చేసుకోగలిగితే సూరంపాలెం రైతాంగానికి నీరు పుష్కలంగా అందుతుందన్నారు. అయితే ఇప్పుడు దాల్వా పంటను, మొక్కజొన్న పంటలను రక్షించుకోవడానికి తక్షణమే కాలువ పూడికతీత పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, టిడిపి అధికార ప్రతినిధి ఎస్ఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య బోర్డు మెంబర్ కొత్తా కొండబాబు, రాష్ట్రస్థాయి టిడిపి నాయకులు, జిల్లాస్థాయి,నియోజవర్గ,మండలస్థాయి టిడిపి, జనసేన ,బిజెపి నాయకులు , స్థానిక రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచాలి

మొదటిపేజీ తరువాయి

కలిగే ప్రయోజనాలు, వ్యవసాయ, హార్టికల్చర్ శాఖలు ద్వారా అందచేస్తున్న చేయూతపై రైతులకి అవగాహన కల్పించడం లో తీసుకుంటున్న చర్యలను కలక్టర్ సమీక్షించడం జరిగింది. క్షేత్ర స్థాయిలో పనిచేసే యూనిట్ ఇన్చార్జి లు, ఐసిఆర్పిలు, ఆర్ఎస్‌కె సహాయకులు,ఇతర సిబ్బంది పనితీరును ఏవిధంగా విశ్లేషణ చేస్తున్నారు అని ప్రశ్నించారు. ఆర్బికే స్థాయిలో అనుకున్న స్థాయిలో ప్రకృతి వ్యవసాయ దిశగా అడుగులు వేయడం లేదన్నది వాస్తవం అన్నారు, రాబోయే సమావేశం నాటికి ఖరీఫ్ , రబీ 2025-26 ఈ క్రాప్ డేటా వివరాలు ఎంత మేరకు కన్వర్షన్ చెయడం పై నివేదికలో పేర్కొనాలని ఆదేశించారు. నవధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచడం పై దృష్టి పెట్టడం ద్వారా ప్రకృతి వ్యవసాయ సాగు పెంచడం సాధ్యం అవుతుందని కలక్టర్ తెలియ చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రకృతి వ్యవసాయ సాగు పై శిక్షణ కార్యక్రమం చేపట్టాలని, కాషాయలు, పి ఎమ్ డి ఎస్ సమయంలో తప్పని సరిగా చేపట్టాలని తెలిపారు. జీవామృతం, కాషాయలు, వ్యవసాయ క్షేత్రం7లో పశువులు ఉండేలా చూసుకోవాలి అని పేర్కొన్నారు. బల్క్ డేటా వివరాలు ప్రకారం కాకుండా ఆర్ ఎస్ కె వారీగా సమీక్ష చెయ్యడం జరుగుతుందని తెలిపారు. హార్టికల్చర్ క్షేత్ర స్థాయి అధికారులకి నేచురల్ ఫార్మింగ్ లక్ష్యం ఇవ్వక పోవడం ఏమిటని ప్రశ్నించారు. రానున్న 2025-26 కి హార్టికల్చర్ సాగు విస్తీర్ణం పెంచడం పై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. అదనపు విస్తీర్ణం పెంచడం వలన ప్రకృతి వ్యవసాయ సాగు పెంచడం సాధ్యం అవుతుందన్నారు. హార్టికల్చర్ – జిల్లా సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టు ఏకతాటి పై కలిసి పనిచేయాలన్నారు. వీటిని విడివిడి గా చూపవద్దని స్పష్టం చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ సాగు 30,641 మంది రైతులకి 45,961 ఎకరాలకు గాను, 37,844 మంది రైతులు 44,219 ఎకరాలు సాధించడం జరిగిందన్నారు. హార్టికల్చర్ లో 10 వేల ఎకరాలు సాగు విస్తీర్ణం లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలియా చేశారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా హార్టికల్చర్ అధికారి బి సుజాత కుమారి వ్యవసాయ సహాయ సంచాలకులు , సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఆప్తుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**– ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** పేదలకు ఆప్తుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న పలువురికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఆకుల రామకృష్ణ తో కలిసి చెక్కులను అందజేశారు. వీరిలో నియోజకవర్గంలోని గ్రామాలవారీ వారి వివరాలు ఇలా వున్నాయి. ర్యాలీకి చెందిన బృందావనం ఖుషీకి రూ.39,099లు; రాజవరంకు చెందిన వంకా సత్తిబాబుకు రూ.1,84,518లు; వసంతవాడకు చెందిన గుంటూరి రామచంద్రరాజుకు రూ.95,837లు; పేరవరంకు చెందిన కంటిపూడి దమయంతికి రూ.35000లు; ముమ్మిడివరప్పాడుకు చెందిన అడపా వీరభద్రావతికి రూ.36,560లు; ఈతకోటకు చెందిన వత్సవాయి చంద్రశేఖర్ రాజుకు రూ.32,900లు; ముమ్మిడివరపాడుకు చెందిన అడపా దుర్గా భవానికి రూ.91,814లు; పొన్నసాయి సత్యకు రూ.37,034లు; పోతు నాగ సూర్యకు రూ.26,218లు; దేవరపల్లికి చెందిన నామన బాపన్నకు రూ.5,55,525లు; గోపాలపురంకు చెందిన మారిశెట్టి నాగమణికి రూ.31,019లు; ఊబలంకకు చెందిన యలమర్తి విశ్వనాథంకు రూ.25,000లు; కొత్తపేటకు చెందిన లంకలపల్లి అమ్మానీకి రూ.45,000లు; వానపల్లికి చెందిన కంఠంశెట్టి వీర వేంకట రామ మహీంద్రాకి రూ.29,410లు; కొత్తపేటకు చెందిన ర్యాలీ వెంకటేశ్వరీకి రూ.1,08,000లు; మోడెకుర్రుకు చెందిన రాకుర్తి వెంకటేశ్వర స్వామికి రూ.53,916లు; వాడపాలెంకు చెందిన దొడ్డిపట్ల రామకృష్ణకు రూ.50,524లు; కొత్తపేటకు చెందిన చొడపనీడి నాగ పావనికి రూ.1,51,260లు; బిల్లకుర్రుకు చెందిన యాళ్ల భాగ్యలక్ష్మికి రూ.20,000లు; మందపల్లికి చెందిన అడపా వి.వి.సత్యనారాయణకి రూ.19,641లు; కొత్తపేటకు చెందిన యర్రంశెట్టి సత్యనారాయణకు రూ.1,04,304లు; వానపల్లికి చెందిన బండారు కాంతమ్మకు రూ.50,011లు; కొత్తపేటకు చెందిన కొప్పిశెట్టి రాజేశ్వరికి రూ.30,028లు; అవిడికి చెందిన మాగాపు పోలుకి రూ.70,624లు; ఖండ్రిగకు చెందిన వల్లెపు మధుకి రూ.52,660లు; వానపల్లికి చెందిన నాగిరెడ్డి రామకృష్ణకి రూ.1,52,202లు; ఆలమూరుకు చెందిన వెల్లంకి రఘుకు రూ.69,389లు; కొమ్మిశెట్టి లక్ష్మణరావుకు రూ.20,000లు; మోదుకుర్రుకు చెందిన గుణ్ణం సురేష్‌కు రూ.20,000లు చెక్కులను సత్యానందరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరికి మొత్తం రూ.22,37,533లు మంజూరు చేసిన ముఖ్యమంతి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. పేదలను ఆదుకోవడంలో గాని, అండగా ఉండటంలో గానీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుంటారని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జయహెూ మహిళ దినోత్సవ కార్యక్రమం



**– ర్యాలీ పాల్గొన్న ఎంపిడిఓ, ఎస్సై, సిడిపిఓ**

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని, పెద్దాపురం పట్టణం నందు సిడిపిఓ జి.ఉష ఆధ్వర్యంలో ర్యాలీ క్యాక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ నెల 8వ తేదిన మహిళా దినోత్సవం పురస్కరించుకుని శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ డి.శ్రీలలిత, ఎస్సై వి.మౌనికలు ఈ ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోను ముందు ండాలని, వారు తెలిపారు. ఈ ర్యాలీ స్ధానిక తహశీల్దార్ కార్యాలయం నుండి మున్సిపల్ సెంటర్ వరకు చేరుకుని, అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ, ఉమాదేవి, పలువురు అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి....

**– రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో జరిగిన శ్రీశ్రీదేవి శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పునఃనిర్మాణం మరియు ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి 1,00,000 లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఇతర మతాలను గౌరవిస్తూ హిందూవులందరూ కలిసికట్టుగా ఉండి, మన ధర్మాన్ని పరిరక్షించుకోవడం కోసం కృషి చేయాలని కోరారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గంలోని ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్య, వైద్యా, ఆర్ధిక పరంగా వేలాదిమందికి సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, రాయపాటి గోవిందు, దేశాల నరేష్, పసల గణేష్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలి

**– పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీత విశ్వనాథ్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని పిఠాపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా... స్ధానిక పార్టీ కార్యాలయము నందు పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ శ్రీమతి వంగా గీత విశ్వనాథ్ ఆధ్వర్యంలో... కాకినాడ జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా అధ్యక్షురాలు శ్రీమతి వర్దినిడి సుజాత, పిఠాపురం నియోజకవర్గ మహిళా మున్సిపల్ చైర్మన్ గండేపల్లి సూర్యవతి, వైస్ వైస్ చైర్పర్సన్ పచ్చిమళ్ళ జ్యోతి, మరియు మహిళా కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు మహిళ ప్రజా ప్రతినిధులు మరియు మహిళ వైఎస్ఆర్సిపి నాయకులు సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ ంలో మహిళల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు



**ఆలమూరు, మేజర్ న్యూస్ :** పాడి రైతులు పశువులకు అందించే గాలికుంటువ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని మోదుకూరు టిడిపి నాయకులు చుండ్రు శ్రీనివాస్ అన్నారు. గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధశాఖ ఏడి ఎల్ అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధిటీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. ఈవ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకా లు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చున్నా రు.కా వున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. అదేవిధంగా గ్రామంలో యానిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్ కుంచె రమేష్, గోపాల్ మిత్ర నేతల ప్రకాష్ కలిసి రైతులకు అందుబాటులో ఉంటూ అనేక సేవలు అందిస్తున్నారని అభినందించారు. అనంతరం సుమారు 300 పశువులకు ఈ టీకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గుమ్మిలేరు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సుభాష్, రాంబాబు, జి మహేష్, ఎంప్రకాష్, డి మురళి, సత్తిరెడ్డి, పాల్గొన్నారు.

## ఎన్.హెచ్.ఆర్.సి. ఆధ్వర్యంలో అనాధ శవాలకు అంత్యక్రియలు



**పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణానికి చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్.హెచ్.ఆర్.సి.) కాకినాడ జిల్లా ఛైర్మన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఛైర్మన్ ధరణికోట మురళీ, వైస్‌ఛైర్మన్ గడిగట్ల సతీష్‌ల ఆధ్వర్యంలో ఇటీవల పెద్దాపురం పట్టణంలో రెండు అనాధ శవాలకు పోస్టుమార్టం అనంతరం మహాప్ర స్ధానం ద్వారా తరలించి కాకినాడ నగరంలో ఒకటి, అంత్యక్రియలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వి.మౌనిక, ఎఎ స్సై వి.వి.రమణ, తదితరులు వారు చేస్తున్న సేవలను అభినం దించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది దుర్గ బాబు, సభ్యులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- కృషితో ప్రయత్నిస్తే విజయం మీ సొంతం
- సుస్మితా రామనాథన్, ఐపిఎస్
- ఉన్నత లక్ష్యాల సాధనకై గొప్ప ప్రయత్నం అవసరమని పిలుపునిచ్చిన ఐపిఎస్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి మాట్లాడుతూ రాజకీయ,రక్షణ ,శాస్త్ర సాంకేతిక, సాంస్కృతిక రంగాలతో పాటు అన్ని రంగాలలో స్త్రీలు తమదైన ప్రత్యేకత చాటుతూ రాణిస్తున్నారని అన్నారు. విద్యారంగంలో అధ్యాపకులుగా ఉత్తమ విద్యార్థులను తయారు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ట్రైనీ ఏఎస్పీ సుస్మితా రామనాథన్, ఐపీఎస్ మాట్లాడుతూ మనదేశంలో స్త్రీలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక స్వేచ్ఛ ఉన్నప్పుడే సాధికారత సాధ్యమవుతుందని తెలిపారు. అందుకు కావలసిన కృషి అవసరమని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఐడిఏ కాకినాడ సెక్రెటరీ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ సుస్మితా రామనాథన్ ఐపిఎస్ ప్రతి ఒక్కరికి మార్గదర్శి కావాలని, లక్ష్యం కోసం కలగనాలని, ప్రయత్నంచేసి సాధించాలని అన్నారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ స్త్రీలు గౌరవించబడే చోట ఆనందం ఉంటుందని, అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్న సహన మూర్తి స్త్రీ అని మహిళలను కొనియాడారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలకు ముఖ్యఅతిథి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించి, మహిళా అధ్యాపకులకు, అధ్యాపకేతర బృందానికి, విద్యార్థులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడిఏ మహిళా విభాగ కన్వీనర్ డాక్టర్ దీప,డాక్టర్ హరిణి, డాక్టర్ జాహ్నవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జి మూర్తి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ గిరిజన గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి దరఖాస్తు ఆహ్వానం

- ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఏపీ గిరిజన గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి మార్చి 25 లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని స్థానిక బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వర రావుతెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి ప్రవేశానికి 2024-25 విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి పాస్ అయిన తెలుగు/ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. విద్యార్థులకు వ్రాత పరీక్ష ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థి ఆధార్ కార్డు, తల్లిదండ్రులు ఆధార్ కార్డులు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఫోటో క్రింద విద్యార్థి సంతకం, కుల ధ్రువీకరణ పత్రం, సబ్ కాస్ట్, ముందు చదివిన స్కూల్ వివరాలు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అలానే 6, 9 తరగతుల్లో మిగిలిన ఖాళీ సీట్ల ప్రవేశానికి ఇదే మాదిరిగా దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ తాడేపల్లి వారి ఆదేశాల మేరకు గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుచున్నామని స్థానిక ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. మరిన్ని వివరాలకు దగ్గరలో ఉన్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలన్నారు.

# కోరుకొండ తహసిల్దార్ కార్యాలయ సందర్శించిన కలెక్టర్



- రీ సర్వే, పిజి ఆర్ ఎస్ అర్జీలు పరిష్కారంపై సమీక్ష
- జిల్లా కలెక్టర్ ప్రశాంతి

**కోరుకొండ, మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలు పరిష్కార విధానంలో మార్గదర్శకాలు పాటించేలా చూడాలని, పరిష్కార నిర్ణయం కు చెందిన వాటి రికార్డులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కోరుకొండ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ తో కలిసి కలెక్టర్ అర్జీలు పరిష్కార విధానం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రీ సర్వే ప్రక్రియ చేపట్టడంతో, అర్జీలు పరిష్కార విధానంలో జవాబుదారీతనం ఖచ్చితంగా పాటించాలని కోరారు. ఇదే క్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలు, వాటిని పరిశీలించి పరిష్కారం దిశగా తీసుకున్న చర్యలకు చెందిన పత్రాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరం చేయాలన్నారు. రీ సర్వే సమయంలో ఏటువంటి అంశా లని పరిష్కారం చేస్తున్నాం అని అడుగగా, భూమి కొలతల్లో వత్యాసాలు , జాయింట్ ఎల్పి కోరిలేషన్, 22 ఏ, దిద్దుబాటుకు సంబంధిం చినవి, ఇనాం ల్యాండ్ తదితర వాటికీ సంబంధించి అర్జీలు పరిష్కారం చెయ్యాల్సి ఉంటుందన్నారు. వీటికి సంబంధించి 75 రోజుల్లో పరిష్కారం దిశగా తీసుకున్న చర్యలను చెందిన రికార్డులు అందచేయాలని కలక్టర్ ఆదేశించారు.

జవాబుదారీతనం , పారదర్శక విధానంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చెయ్యాలని కలక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. పీజీఆర్ఎస్ ద్వారా రీ సర్వే కి చెందిన 924 అర్జీలను కోరుకొండ మండలం లో పరిష్కారం చేసినట్లు, వాటికీ అనుసంధానంగా రికార్డులు అందచేయాలని పేర్కొన్నారు. ప్రజలు అర్జీలు పరిష్కారం కోసం సంతృప్తి స్థాయి ని పరిగణన లోనికి తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. అర్జీలు పరిష్కారం చేసినా రీ ఓపెన్ అవుతున్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమీక్ష లు ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, తహసిల్దార్ వి.సుస్వాగతం , ఇతర రెవెన్యు సిబ్బంది హాజరయ్యారు.

# బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడ, దేవాలయం వీధిలో గల పైడా శ్రీనివాస కళ్యాణ మండపం నందు బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, ఉపాధ్యక్షులు సుభద్రా దేవి మరియు కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లయన్ బాదం బాలకృష్ణ ఆర్గాన్ డొనేషన్స్ మీద మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. సుభద్ర దేవి ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు ఇచ్చిన పథకాలను, ప్రతి పథకం యొక్క అవస్యకతను మహిళలకు వివరించారు. నిర్మల కిషోర్ మాట్లాడుతూ మహిళల సాధికారత, వారిపై సమాజంలో జరిగే దాడులను, ఒడిద్దుడుకులను, ఎలా అధిగామించలో వివరించారు. అలాగే పార్టీలో అంకితభావంతో పనేచేసిన సీనియర్ మహిళలకు సన్మాన కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. మహిళలకు ఆటలు, పాటలు, నృత్యాలు, వంటల పోటీలు నిర్వహించి, వారికి కాకినాడ జిల్లా పూర్వాధ్యక్షుడు ఎనిమిరెడ్డి మాలకొండయ్యచే ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ తుమ్మల పద్మజ, సీనియర్ నాయకులు కామినేని జయశ్రీ, రాజేశ్వరి, మోటికూరి వరలక్ష్మి,జోనల్ ఇంచార్జి ఉమా మహేశ్వరీ, జిల్లా మహిళా నాయకులు గుడూరు పద్మ, ధనలక్ష్మి, జయ, ఈర్ల దేవి, రెడ్డి వరలక్ష్మి, ప్రసన్న కుమారి, పెండెం శ్రీదేవి, పక్కి మణిబాల పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

# కొత్త ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా వేగంగా, పారదర్శకంగా పంచాయతీ సేవలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పంచాయతీల్లో ఆన్లైన్ సేవలు గ్రామీణ ప్రజలకు వేగంగా, పారదర్శకంగా పంచాయతీ సేవలు అందించాలనే లక్ష్యంతో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో గ్రామపంచాయతీల్లో కొత్త ఆన్లైన్ పోర్టల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సులభంగా సర్టిఫికెట్లు పొందేలా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కొత్త విధానానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. అందులో భాగంగా స్వర్ణ పంచాయత్ కొత్త ఆన్లైన్ పోర్టల్‌ను ప్రారంభించింది అని అన్నారు. ఇంటి, కుళాయి తదితర పన్నులు స్వయంగా పంచాయితీ ఆఫీస్‌కి వెళ్లి గతంలో చెల్లించేవారని ఇప్పుడు స్వర్ణ పంచాయత్ యాప్ నందు ఆన్లైన్ ద్వారా ఇంటి వద్ద మన ఫోన్ నుంచి నేరుగా ప్రభుత్వ ఖాతాకు జమ అయ్యేలా మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో ఏర్పాటు చేయడం జరిగిందని అడబాల తెలిపారు.

# సారా నిర్మూలనకు నవోదయం 2.0 ప్రారంభం

**- నాటుసారాతో అన్నీ అనార్థాలే..**
**- నాటుసారా నేరాలకు సంబంధించి**
**14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయండి..**
**- కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** నాటు సారాను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో కలిసి జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి నవోదయం (నాటుసారా నిర్మూలన), డ్రగ్స్ నియంత్రణ పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షన్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సారా రహితంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యం నిర్ధేశించిందన్నారు. సారా తయారీ, విక్రయాలతో జీవనం సాగించేవారు ఇకపై ఆపనులు మానుకోవాలని సూచించారు. నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి పొందేలా చర్యలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. సారా తయారీ, రవాణా విక్రయాలు కొనసాగించేవారిపై ఇకపై కఠిన చర్యలు ఉంటాయని, తెలిపారు ఎక్కడైనా నాటుసారా తయారుచేసినా, రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. నాటుసారా తయారుచేసినా, విక్రయించినా చట్టరీత్యా నేరమన్నారు. సారాయి తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలు విక్రయించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లాలో గుర్తించిన 137 గ్రామాలలో తిరిగి గ్రామసభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అధికారులు గ్రామాలకు వెళ్ళేటప్పుడు వివిధ శాఖల అధికారులు తో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఏడు ఎక్సైజ్ స్టేషన్లో పరిధిలోని 137 నాటు సారా తయారీ కేటగిరి గ్రామాలను గుర్తించడం జరిగిందని, ఆ గ్రామాలలో నాటు సారా తయారు చేసే కుటుంబాలను గుర్తించి వారికి పూర్తి అవగాహన కల్పించడంతోపాటు వారికి స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని ఆయన అన్నారు. నాటు సారా తయారు చేసేందుకు ఉపయోగించే నల్ల బెల్లం అమ్మే వ్యాపారవేత్తలను వాటిని అమ్మకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఎవరైనా నల్ల బెల్లం అమ్మినట్లయితే ఆ వ్యాపారస్తుల లైసెన్సు క్యాన్సిల్ చేయాలని ఎస్పీ అన్నారు.

జిల్లా స్థాయిలో ఎప్పటికప్పుడు నాటుసారాని పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్గా డిస్టిక్ ఎస్పీ, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఫారెస్ట్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారులతో జిల్లా స్థాయి ట్రాన్స్ఫర్ట్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కమిటీ నాటుసారా తయారీ రవాణా అమ్మకాలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాలలో నాటుసారా కాయడం తరలించడం అమ్మడం వలన ఉండే శిక్షణ గురించి వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని నాటు సారా కాయడం అమ్మడం మానేస్తే వారికి ఉపాధి మార్గాలు ఏమేమి ఉంటాయి అనేది కూడా వివరించాలని ఎస్ పి అన్నారు. ఈ సందర్భంగా నవోదయం 2.0 నాటు సారా నిర్మూలన కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్,ఎస్పీ, సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

# ధర్మరక్షణతో పాటు దేశభక్తి పెంపొందించాలి



**రంపచోడవరం,మేజర్న్యూస్ :** ధర్మరక్షణతోపాటు చలన చిత్రాలు ద్వారా దేశభక్తి పెంపొందించాలని రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వెంకట రామారెడ్డి విజ్ఞప్తి చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం లలితా టాకీస్లో శుక్రవారం 'ఛవా' చిత్రం తెలుగు డబ్బింగ్ రిలీజ్ అయిన సందర్భంగా విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, సమరత సేవ ఫౌండేషన్, ధర్మ ప్రచార భక్త మండలి ఆధ్వర్యంలో ధియేటర్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంతటి చారిత్రిక దేశ భక్తిని అందించిన చిత్రానికి, ధియేటర్ యాజమాన్యానికి, సిబ్బందికి, ఎగ్జిబిటర్ కి కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలియచేసారు. ఈ చిత్రం తెలుగులోను ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా నల్లమిల్లి వేంకట రామారెడ్డి మాట్లాడుతూ చలన చిత్రాలు ధర్మరక్షణతో పాటు దేశభక్తి పెంపొందించాలన్నారు. అలాగే మన పూర్వీకుల చరిత్ర మనతో పాటు మన పిల్లలకు అందించాలని అనుకోరుకుంటున్నామన్నారు.

# చైర్మన్ భావన రత్నకుమారి అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం



కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు పురపాలక సంఘ సమావేశ మందిరంలో శుక్రవారం చైర్మన్ భావన రత్నకుమారి అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అజెండాలోని 36 అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించారు. ఈ సమావేశం లో వివిధ నిధుల నుండి రోడ్లు, డ్రైయిన్ నిర్మాణం, మరమ్మత్తుల నిమిత్తం ఎనిమిది అంశాలకు సంబంధించి 38లక్షల ఒక వెయ్యి 495 రూపాయల 59 పైసల విలువైన పనులకు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. పేపర్ ప్రకటనల నిమిత్తం 24 వేల 465 రూపాయల బిల్లుల చెల్లింపులు సభ ఆమోదం తెలిపింది. గత కౌన్సిల్ సమావేశం లో వాయిదా వేసిన ఎజెండా లోని 10 వ అంశం ఆశీల వసూలు పై మార్పులు, చేర్పులపై చర్చించారు. సభ్యులు సూరపనేని చిన్ని, కందేళ్లి రామారావు మాట్లాడుతూ కొవ్వూరు పట్టణ పరిధిలోని ఇసుక ర్యాంపుల్లో ఇసుక రవాణా చేసే వాహనాలను ఆశీల రుసుము నుంచి మినహాయించాలని సూచించారు. మరో సభ్యులు పిల్లలమర్రి మురళీకృష్ణ మాట్లాడుతూ గోష్పాద క్షేత్రానికి పర్యాటకులు వస్తారని, వారు వచ్చే వాహనాలకు రుసుము నుంచి మినహాయించి, మున్సిపాలిటీ నుంచి ఒకరిని అక్కడ విధుల్లో నియమించి వారిద్వారా నేరుగా రుసుము వసూలు చేసి, వచ్చిన నిధులను గోష్పాద క్షేత్రం లో పారిశుధ్య పనులకు వినియోగిస్తే బాగుంటుందని సూచించారు. మరో సభ్యులు రుత్తల భాస్కర్ రావు మాట్లాడుతూ కూరగాయలకు ఆసీల నుంచి మినహాయింపు ఇవ్వాలని అన్నారు. కంఠమణి రమేష్ మాట్లాడుతూ పట్టణం లో అపరిశుభ్రత నెలకొందని ఎక్కడ చూసినా చెత్తకుప్పలో దర్శనమిస్తున్నాయి సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మున్సిపల్ కమీషనర్ వివరణ ఇస్తూ చెత్త సేకరించే కొన్నివాహనాలు మరమ్మతులకు గురయ్యాయని, ప్రస్తుత ట్రాక్టర్లతో చెత్తను తరలిస్తున్నామని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రయత్నిస్తామన్నారు. ఎజెండా లోని 36 అంశాలకు సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సభ ముగిసినట్లు ప్రకటించకుండానే సభ్యులు సభ నుంచి వెళ్ళిపోదం పట్ల చైర్ పర్సన్ భావన రత్నకుమారి సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం సభా మర్యాదలు పాటించాలని, అధ్యక్ష స్థానంలో ఉన్న చైర్మన్ సభ ముగిసింది అని ప్రకటించకుండా ఎలా వెళ్ళిపోతారంటూ అసహనం వ్యక్తపరిచారు.

## కొణిదెల నాగబాబును కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు మెగా బ్రదర్ నాగబాబు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా మంగళగిరి పార్టీ కార్యాలయం లో నాగబాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కాయల మణికంఠ,పాలెం బాబిసాయి ఇతరులు పాల్గొన్నారు.

# నీరు ఇప్పించండి మహా ప్రభో...

**- పిఠాపురం మండలం బోగాపురం గ్రామంలో ఎండిపోతున్న వరి పొలాలు**
**- తమ పొలాలకు నీరు ఇప్పించాలని కోరుతున్న రైతులు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఎండిపోతున్న తమ వరి పంటకు నీరు ఇప్పించాలని పిఠాపురం మండలం భోగాపురం రైతులు వేడుకుంటున్నారు. నీరు లేక బీటలు వారిన తమ వరి పొలాలను మీడియాకు చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. రాయవరం చెరువు నుండి తమ పొలాలకు నీరు చేరాల్సి ఉందని, ఆ నీటిపై భోగాపురం గ్రామంలో సుమారు 70 ఎకరాల ఆయకట్టు ఆధారపడి ఉందని, 70 ఎకరాలు భూములను 50 మంది రైతులు సాగు చేస్తున్నామని, నీరు చివరి వరకు చేరకపోవడంతో... తమ పొలాలు ఎండిపోయాయని, తామంతా కౌలు రైతులమని, అప్పులు చేసి, పంటలకు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తున్నామని, వరి పంట పొట్ట దశలో ఉన్న కీలకమైన సమయంలో నీరు లేక తమ పొలాలు బీటల వారి పంట మొత్తం పనికి రాకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు, అధికారులు స్పందించి తమ పంటలకు నీరు ఇప్పించాలని కన్నీటితో వేడుకుంటున్నారు. కీలకమైన సమయంలో నీరు లేకుంటే పంట మొత్తం వృధాగా పోతుందని, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన మాకు ఆత్మహత్యలే శరణ్యమని, తమ పొలాలకు నీరు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## పోలవరం నిర్వాసితుడి ఒక్క పేరు తొలగించిన ఊరుకునేది లేదు



కూనవరం, మేజర్ న్యూస్ : కూనవరం మండలంలో 11 వ తారీకు నుండి జరిగే ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయంలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బొర్రయ ఈరోజు పార్టీ కార్యాలయంలో తెల్లం తమ్మయ్య అధ్యక్షన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఫస్ట్ లిస్ట్ సెకండ్ లిస్ట్ పేర్లతో ప్రజలను గందరగోళపరుస్తున్నారని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికే 41 కాంటూర్ పేరుతో ఫస్ట్ పేస్ సెకండ్ ప్లేస్ అంటూ ప్రజలు మభ్యపెట్టి కాలయాపన చేస్తున్న ప్రభుత్వాలు ఇప్పటికైనా సర్వం కోల్పోయిన పోలవరం ప్రాజెక్టు నిర్వహితులకు న్యాయం చేయకపోతే నిర్వాసితులందరూ కలిసి ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య మడకం నాగమణి మండల కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సమస్యలపై ప్రత్యేక శాసనసభ సమావేశాలు నిర్వహించాలి

- శ్రామిక మహిళలకు కనీసవేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్
- లైంగిక వేధింపులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలి
: మహిళా సంఘాలు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రామిక మహిళా సమన్వయ కమిటీ సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సదస్సు పాతబస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ భవన్‌లో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రవతి అధ్యక్షతన జరిగింది. ఉదయం బాలాజీ చెరువు సెంటర్ నుండి ర్యాలీగా అంబేద్కర్ భవన్ వరకు చేరుకుని సదస్సును సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చంద్రమళ్ల పద్మ ఆహ్వానం పలికి సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరసింహానాయక్ పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సదస్సులో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దడాల పద్మ, కోశాధికారి రమణమ్మ, ఆశా సంఘం ఉపాధ్యక్షురాలు రాయుడు నాగలక్ష్మి, సచివాలయ ఏఎంఎం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు నీరజ, పోస్టల్ వర్కింగ్ ఉమెన్ కన్వీనర్ పొన్నమండ అనిత కృష్ణ, శ్రామిక మహిళా నాయకురాలు షేక్ పద్మ హాజరయ్యి మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మికోద్యమాల ప్రభావంతో నుండి 1908లో మహిళల హక్కులకై ఉద్యమాన్ని క్లారా జెట్కిన్, రోజా లక్సంబర్గ్, అలెగ్జాండ్రా కొల్లంతాయ్, కృపాస్కయి, లా పాషనారా వంటి మహిళా నాయకులు ప్రారంభించగా భారత దేశంలో మహిళల విద్యకై సావిత్రిబాయి పూలే, విమల రణదీవే, అహల్య రంగ్నేకర్, గోదావరి పరులేకర్, కెప్టెన్ లక్ష్మీ సెహగల్ వంటి స్వాతంత్ర సమరయోధులు, కార్మికోద్యమ నాయకులు దేశంలో మహిళా సాధికారతకై ఎన్నో త్యాగాలు చేసారని గుర్తుచేశారు. జిల్లా న్యాయస్థానాలలో న్యాయమూర్తులుగా జిల్లా కోర్టులలో 35%, హై కోర్టులో 25%, సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా 5% మాత్రమే మహిళలు ఉన్నప్పుడు మహిళా సాధికారత ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే మహిళలను గౌరవ వేతనం, పార్ట్ టైం, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీముల పేరుతో మహిళల శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. తక్షణం శ్రామిక మహిళలందరికీ కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు అన్ని స్థాయిల్లో ఏర్పాటు చేయాలన్నారు. లైంగిక వేధింపులపై తక్షణ విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. లైంగిక వేధింపుల బాధితులకు ఇవ్వాల్సిన పరిహారాలను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, నక్కెళ్ళ శ్రీను, అంగన్వాడి సంఘం నాయకులు సునీత, లక్ష్మీ, తులసి, సుజాత, మేరీ సమాధానం, చామంతి, వీరవేణి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు భవాని, భారతి, నాగలక్ష్మి, వేణి, ఉమా, లలిత, వెలుగు వివోఏ నాయకులు గంగాభవని తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ బార్ అసోసియేషన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం







కాకినాడ, మేజర్‌న్యూస్ : కాకినాడ బార్ అసోసియేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని న్యాయమూర్తులు, మహిళ న్యాయవాదుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. న్యాయవ్యవస్థలో మహిళా న్యాయ వాదుల అంతా ముందంజలో ఉండాలని పలువురు జడ్జిలు పిలుపుని చ్చారు. జడ్జిలు పీ.కమలాదేవి, కే.శ్రీదేవి, నికిత ఆర్.ఓరా, ఎం.హరినారా యణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, మరింత ప్రోత్సాహాన్ని ఇస్తే మరిన్ని విజయాలు తథ్యమని పలువురు జడ్జిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా న్యాయవాదుల సమక్షంలో జిల్లా జడ్జిలు కేకును కట్ చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా అనేక పోటీల్లో విజయం సాధించిన మహిళా న్యాయవాదులకు బహుమతులను అందజేశారు. న్యాయవాదులు అంతా కలిసి జడ్జిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ నరహరిశెట్టి రవికృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్తింటి విశ్వేశ్వరరావు, కార్యదర్శి చెక్క శ్రీనివాసరావు, లేడీ రిప్రజెంటేటివ్ జి.సునీత, సరోజిని, ఉమా గౌరీ, బిందు శ్రీ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆదికవి నన్నయ్య కాకినాడ క్యాంపస్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఎం.ఎస్.ఎన్. క్యాంపస్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్. ప్రసన్నశ్రీకి ప్రిన్సిపాల్ మరి యు కార్యక్రమ అధ్యక్షురాలు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమం ప్రారంభోత్సవంగా ఉపకులపతి డా. బి.ఆర్.అంబేద్కర్ మరియు ఎం.ఎస్. నాయకర్ విగ్రహాలకు పుష్పమాలలు అర్పించి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె విశ్వవిద్యాలయం అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. క్యాంపస్ అభివృద్ధి, మహిళల హాస్టల్, అంతర్గత రహదారుల విస్తరణ తదితర ప్రాజెక్టులపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అధ్యాపక వర్గానికి విద్యార్థుల హాజరు, తరగతుల క్రమశిక్షణ, విధుల్లో బాధ్యతాయుతమైన పాత్రను గమనించాలని ఉపకులపతి సూచిం చారు. అలాగే, పరిశోధనపై మరింత దృష్టి పెట్టాలని, ఏ విద్యా సంస్థ విజయానికి అయినా సమయ పరిపాలన కీలకమని వివరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మహిళా అధ్యాపకులు, విద్యార్థినులను అభినం దిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. బోధన మరియు బోధనేతర సిబ్బంది మన సంస్థ భవిష్యత్తుకు భద్రత కల్పించే ప్రధాన స్తంభాలని పేర్కొన్నారు. తనను విశ్వవిద్యాలయ ఉపకులపతిగా నియమించి అవకాశం ఇచ్చిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఆమె కృతజ్ఞ తలు తెలిపారు.ఈ వేడుకలో డీసీఎంఎస్ తలాష్ ఫెస్ట్‌కు సంబంధిం చిన పోస్టరును ఉపకుల పతి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఉదయ్ కుమార్, సంయుక్త సంచాలకులు (పశుసంవర్ధక శాఖ) ఆర్. వెంకటేశ్వర్లు, ఎం దినకర్,ఓఎన్జీసీ జనరల్ మేనేజర్ సునీల్, సహాయ ప్రిన్సిపాల్ డా.ఎం. పొచయ్య, ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ రాధా మాధవి, డా.ఆర్. వెంకటేశ్వర్లు, డా.కొల్లా కృష్ణమూర్తి, బోట్ క్లబ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.దాసరి శ్రీధర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. యేశ్వంత్ నాయుడు, ఎన్. చైతన్య, డా.జి.ప్రమీల రాణి, ఇత ర అధ్యాప కులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్ర మంలో భార తీయ సాంప్రదాయనృత్యాలు,దిమ్సా నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదనంగా, హస్తకళల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## నియోజకవర్గంలో నాయకులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి



రావులపాలెం,మేజర్‌న్యూస్ : రావులపాలెం మండల ఎంపీపీ కర్రీ లక్ష్మీ వెంకట నాగదేవి మామ అలాగే కర్రీ వీర్రెడ్డి తండ్రి కర్రీ సుబ్బిరెడ్డి ఇటీవల మరణించగా మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే కొమరాజులంక సర్పంచ్ కర్రీ వెంకట గోవింద కృష్ణారెడ్డి మామ గుడిమెట్ల విజయభాస్కర్ రెడ్డి ఇటీవల మృతి చెందగా చిర్ల జగ్గిరెడ్డి కృష్ణారెడ్డిని మరియు కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.

## ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు






రామచంద్రపురం, మేజర్‌న్యూస్ : స్థానిక ముచ్చిమిల్లిలో ఉన్న మోడరన్ ఏబీసీ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. స్థానిక లయన్స్ క్లబ్ నందు జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందజేయడానికి మోడరన్ విద్యాసంస్థలు నిత్యం కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం డివైఈవో రామలక్ష్మణ మూర్తి మాట్లాడుతూ గత నాలుగున్నర దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి విశేషమైన కృషి చేసిన మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి. రావు పలువురికి ఆదర్శం అన్నారు. తర్వాత ఎంఈఓ కె.వీరరాఘవరెడ్డి మాట్లాడుతూ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో సంస్థను నడిపిస్తున్న ఘనత జి.వి.రావుకే చెల్లిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శిం చిన కరాటే అంశాలను సీఐ వెంకటనా రాయణ,ఎడిషనల్ ఎస్సై భుజంగరావు అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చిన్ననాటినుండి విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ నేర్పించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు నిర్వహించిన కాన్వకేషన్ కార్యక్రమం హైలైట్ గా నిలిచింది. ఈ సందర్భంగా ఏబిసి ప్రైమరీ అకాడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపించడమే కాక, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు భరోసాగా నిలుస్తూ,వారి ఉన్నతికి తోడ్పడేలా అకాడమిక్ ప్రణాళికతో ప్రతి విద్యా సంవత్సరం ముందుకు వెళు తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యా సంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు మాట్లాడుతూ మోడరన్ సుదీర్ఘ విద్యాప్రస్థానంలో లక్ష మంది విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల ద్వారా తీర్చిదిద్దడం గొప్ప ఆత్మసంతృప్తి ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందించడంలో మోడరన్ తనదైన ముద్రను కలిగి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏబిసి ప్రైమరీ స్టాఫ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం మధ్యాహ్నం అలూమ్ని ఆడిటోరియం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ప్రొ. సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాజమండ్రిలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొ.ఎస్.ప్రసన్నశ్రీ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ. కె.వి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావులు వేదికనలంకరించారు. ఎంపవం మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ డైరెక్టర్ ప్రొ.యు.వి.రత్నకుమారి కార్యక్రమానికి కో–ఆర్డినేటర్‌గా వ్యవహరించగా అతిథులు జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ నేపథ్యంలో ముఖ్యఅతిథి ప్రొ. ఎస్.ప్రసన్న శ్రీ మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన, సాధికారత సమాన అవకాశాలను ప్రోత్సహించేందుకు మహిళా దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నామన్నారు. సమాజంలో ఒక మహిళను బలపరిస్తే ఆమె ఒక కుటుంబాన్ని బలపరుస్తుందని, ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రపంచంలో పురుషులకు మరియు స్త్రీలకు సమాన అవకాశాలు ఉన్నాయని, మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా తమను తాము శక్తివంతులుగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. మనమందరం సమానత్వం కోసం నడుద్దామని, అప్పుడే లింగ సమానత్వంతో పాటు సమాజంలో మార్పు వస్తుందన్నారు. తల్లి మొదలు చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను మహిళ అలవోకగా చేయగలదన్నారు. మనిషి బ్రతికినంత కాలం యశస్సుతో బ్రతకాలని, మరణించిన తర్వాత కూడా ఆ కీర్తి విరాజిల్లుతోందన్నారు. సమాజంలోని ప్రతీ మనిషికి ఆత్మగౌరవం ఉంటుందని, మహిళలు ఆ ఆత్మగౌరవంతోనే అవకాశాలను చేజిక్కించుకుని ముందుకు వెళ్ళాలన్నారు. జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ. సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1975 నుండి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. మహిళలు అవకాశాల కోసం ఎదురుచూడకుండా అవకాశాలను అందిపుచ్చుకుని తమను తాము నిరూపించుకోవాల న్నారు. మహిళా సాధికారత దిశగా వారిని ప్రోత్సహించేలా మంచి వాతావరణాన్ని పెంపొందించాలన్నారు. గడిచిన కాలంలో పలు గిరిజన తెగలలోని ప్రజలు మహిళల నాయకత్వంలోనే ఏ కార్యక్రమమైనా చేపట్టేవారని, అదే సంస్కృతి మరలా రావాలన్నారు. నడిచేవారని వారి గ్రామాలలోని ప్రజలు మహిళలు లేనిదే ఈ సమాజం లేదని, అన్ని రంగాల్లోను మహిళల ప్రాతినిధ్యం ఉండాలన్నారు. మహిళలు లక్ష్యాలను నిర్దేశించుకుని మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఐదవ లక్ష్యమైన లింగ సమానత్వాన్ని 2030కి సాధించాలని, అప్పుడే మహిళా సాధికారత సాకారమవుతుందన్నారు. అదేవిధంగా జెఎన్‌టియుకెలో లక్ష్మి ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా ఉత్తమ ప్రతిభ కనబర్చిన బాలికా విద్యార్థులకు ఇప్పటివరకు రూ.20వేలు చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తుండగా వచ్చే విద్యాసంవత్సరం నుండి ప్రతీ విద్యార్థినికీ స్కాలర్‌షిప్ ఇచ్చేందుకు ఫౌండేషన్ ఛైర్మన్ మరియు అవెంటెల్ కంపెనీ సిఇఓ డా.అబ్బూరి విద్యాసాగర్, మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి అబ్బూరి శారదలు ముందుకు వచ్చారన్నారు. అలాగే విదేశీ విశ్వవిద్యాలయాలలో ప్రవేశాలకు సంబంధించి విద్యార్థులకు మార్గదర్శకం చేస్తుందన్నారు. అనంతరం ముఖ్యఅతిథి ప్రొ. ఎస్.ప్రసన్నశ్రీను ఉపకులపతి, అతిథులు సన్మానించి మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా అధ్యాపకులకు, సిబ్బందికి, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాల విద్యార్థినులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్, విభాగాధిపతులు, అధ్యాపకులు, మహిళా ఉద్యోగినులు, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 31 వరకు పశువులకు టీకాలు

– పశువులకు సకాలంలో టీకాలు వేయిద్దాం
– వ్యాధులు నిర్మూలిద్దాం ఎడిఏ రామస్వామి



పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ : ఈ నెల 31 వరకు పశు సంవర్థక శాఖ ఆదేశాల మేరకు పెద్దాపురం, కిర్లంపూడి మండలాలలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశు సంవర్థక శాఖ గాలికుంటు, బ్రుసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం వేయడం జరుగుతుందని, పెద్దాపురం వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ ఏరియా (ఎడిఏ) టి.ఎన్.వి.ఎస్.రామస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ మండలంలోని ఆనూరు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.అన్నపూర్ణ నాయుడు, ఆర్.బి.పట్నం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.రాకేష్, కాండ్రకోట వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ గంగాభవాని, దివిలి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ మస్తాన్‌బీల ఆధ్వర్యంలో వేగవంతంగా గాలికుంటు వ్యాధి టీకాలు, బ్రుసెల్లోసిస్ టీకాలు వేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఎడిఏ తెలుపుతూ గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం వలన వ్యాధి సోకిన పాడి పశువులలో తగ్గే పాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చునని వ్యాధి సోకిన మగ పశువులలో తగ్గే పని సామర్థ్యాన్ని అరికట్టవచ్చని, దూడలలో మరణాలు తగ్గించి, ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని, నాలుగు నెలలు దాటిన ప్రతీ పశువుకు తప్పనిసరిగా టీకా వేయించాలని ఆయన సూచించారు. వ్యాధి లక్షణాలు తీవ్రమైన జ్వరం మరియు నీరసం, నోటి నుండి తీగల మాదిరి చొంగ, నోరు మరియు కాళ్ళు గిట్టల మధ్య పుండ్లు, కొద్దిపాటి ఎండకు కూడా రొప్పడం, చూడు పశువులు ఈసుకుపోవడం మరియు పాల ఉత్పత్తి, పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం, రైతుకు ఆర్థిక నష్టం, పాలు త్రాగే దూడలలో మరణాలు, వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోవడం వంటి నష్టాలు జరుగుతాయని, కావున ప్రతీ పాడిరైతు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని, ఎడిఏ సూచించారు. అలాగే బ్రుసెల్లోసిస్ వ్యాధి వల్ల జ్వరం బలహీనత, చూడి ఆఖరి దశలో గర్భస్రావం, గర్భస్రావం మత్తు, మాయ వేయకపోవడం, చూడి నిలవకపోవడం, మగ పశువులలో వృషణాల వాపులు, కీళ్ళ వాపులు, వంధ్యత్వం, వ్యాధి సోకిన పశువుల గర్భస్రావాలు, మాయ మరియు పాల ద్వారా ఇతర జంతువులకు వ్యాపిస్తుందని, వ్యాధి సోకిన పశువుల నుండి మనుషులకు కూడా సోకే అవకాశం ఉందని, కావున బ్రుసెల్లోసిస్ చికిత్స లేదని, వ్యాధికి నివారణకు టీకా ఒకటే మార్గమని ఆయన తెలిపారు. అలాగే పశువులకు సకాలంలో టీకాలు వేయించి, వ్యాధులను నిర్మూలించి, పాడి రైతులు ఆర్థిక ప్రగతిని సాధించాలని, ఎడిఏ తెలిపారు. దీనిలో భాగంగా పెద్దాపురం మండలంలో కాండ్రకోట, దివిలి, ఆనూరు, ఆర్.బి.పట్నం గ్రామాలలో పశు వైద్య శాలల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో పాడి పశువులకు గాలికుంటు, బ్రుసెల్లోసిస్ టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించి, పశు వైద్య సిబ్బందికి ఎడిఏ పలు సూచనలు చేశారు.

# వైభవంగా ఆత్రేయపురం లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

– సింహ వాహనంపై కొలువుదీరిన స్వామివారు





ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆత్రేయపురం గ్రామంలో వేంచేసి ఉన్న లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మూడవరోజు వైభవంగా జరుగుతున్నాయి. పండితులు ఖండవల్లి సూర్యనారాయణ చార్యులు, సుదర్శనం సూర్య పురుషోత్తమ సత్యసాయి ఆధ్వర్యంలో అర్చకులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి అష్టోత్తర శత 108 బిందెలతో కలశాభిషేకం అనంతరం మహిళలచే సామూహిక కుంకుమార్చన, హారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామ పురవీధుల్లో సాయంత్రం 8 గంటలకు సింహ వాహనోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ శాశ్వత ధర్మకర్త పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ మేనేజర్ గోరింట వినయ్ కుమార్ రాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని 2కె రన్






కాకినాడ, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాదవ్ కాకినాడలో మహిళా 2కె రన్ ను ప్రారంభించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర హోం మంత్రి వి.అనిత, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఏలూరు రేంజ్ ఐజిపి అశోక్ కుమార్ ఆదేశములతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు మార్చి 1వ తేదీ నుండి కాకినాడ జిల్లా వ్యాప్తంగా జరుగుచున్నాయి. ఈ కార్యక్రమాలను మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహించుచున్నారు. ఈ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం కాకినాడ పట్టణంలో నాగమల్లి తోట నుండి భానుగుడి సెంటర్ వరకు 2 కిలో మీటర్ల పరుగు (2కె రన్) ను కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి విజయకుమారి, సిబ్బంది పాల్గొన్నారు. ఈ 2కె రన్‌లో అదనపు ఎస్పి ఎఆర్ శ్రీనివాసరావు, కాకినాడ ఎస్‌డిపిఓ ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, డిఎస్పీ ఎఆర్ శ్రీహరి, ట్రైనీ డిఎస్పీ జీవన ఎపిపిఎస్, సర్పవరం సిఐ పెద్దిరాజు, మహిళా పిఎస్ సిఐ రామచంద్రరావు, ట్రాఫిక్ సిఐ డి.రామారావు, ఆర్ఐ ఎఆర్ నరసింహమూర్తి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు కాకినాడ, ఐసిడిఎస్ సిబ్బంది, శ్యాం ఇనిస్టిట్యూట్ విద్యార్థినులు, పట్టణ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆహ్లాదంగా ఏపీ ఎన్జీజిఓ ఉమెన్స్ వింగ్ 'మహిళా దినోత్సవ' కార్యక్రమాలు









**– రెండవరోజు త్రో బాల్ విభాగంలో విన్నర్స్‌గా అన్నపూర్ణ టీం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఇంటర్నేషనల్ మహిళా దినోత్సవంలో భాగంగా ఏపీ ఎన్జీజిఓ ఉమెన్స్ వింగ్ తూర్పుగోదావరి జిల్లా వారు ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కొరకు రెండవ రోజు జరిగిన ఈవెంట్స్‌లో త్రో బాల్ విభాగంలో విన్నర్స్‌గా అన్నపూర్ణ టీం, రన్నర్స్‌గా దుర్గ భవాని టీం బహుమతులు గెలుచుకున్నారు. అలాగే జావలెన్ త్రో 40 సం.లోపు విభాగంలో ఫస్ట్ ప్రైజ్ కె.కళావతి, ఆర్ & బి డిపార్ట్మెంట్, సెకండ్ ప్రైజ్ సి.హెచ్. అన్నపూర్ణ, ఎపిజిఎల్ఐ డిపార్ట్మెంట్, 3వ ప్రైజ్ ఎస్.శాంతి, జిజిహెచ్ కాకినాడ మరియు జావలిన్ త్రో 40 సంవత్సరములు పైన విభాగము నందు ఫస్ట్ ప్రైజ్ పి.లక్ష్మీ రమణ, మెడికల్ అండ్ హెల్త్, సెకండ్ ప్రైజ్ డి.ఆర్.ఎస్.రుక్మిణి దేవి, రంగరాయ మెడికల్ కాలేజ్, కాకినాడ, 3వ ప్రైజ్ ఎస్.కె. నూర్జహాన్, ఎస్పీ ఆఫీస్ వారు బహుమతులు గెలుచుకున్నారు. మరియు డిస్కస్ త్రో 40 సంవత్సరముల లోపు విభాగం నందు ఫస్ట్ ప్రైజ్ గా టి.స్నేహ సుప్రజ, కెఎంసి (ఎంఎ & యుడి), సెకండ్ ప్రైజ్ జి.గీతాంజలి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, 3వ ప్రైజ్ ఎండి నర్గీస్ సచివాలయం వారు మరియు డిస్కస్ త్రో 40 సంవత్సరముల పైన విభాగము నందు ఫస్ట్ ప్రైజ్ ఎస్.అరుణ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, సెకండ్ ప్రైజ్ ఆర్.సత్య వాణి, జిజిహెచ్, 3వ ప్రైజ్ పి.లక్ష్మి రమణ, మెడికల్ అండ్ హెల్త్ వారు బహుమతులు గెలిచారు, పాటల పోటీ విభాగము నందు ఫస్ట్ ప్రైజ్ గా వి.సత్య శిరీష పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్, సెకండ్ ప్రైజ్‌గా కౌముది, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్, 3వ ప్రైజ్ ఎస్.దివ్యశ్రీ ఆర్ & బి డిపార్ట్మెంట్, 4వ ప్రైజ్‌గా కె.మానసా దేవి, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ వారు బహుమతులు గెలిచారు. షటిల్ కాక్ సింగిల్స్ నందు ఫస్ట్ ప్రైజ్ ఎస్.దీపిక, జిల్లా పరిషత్, సెకండ్ ప్రైజ్ వి.శ్రీవల్లి, సచివాలయం,3వ ప్రైజ్ కె.ఎన్.ఆర్.కుమారి, జిజిహెచ్ వారు బహుమతులు గెలిచారు. అలాగే షటిల్ కాక్ డబుల్స్ నందు ఫస్ట్ ప్రైజ్ ఎస్.దీపిక మరియు కె.నిహారిక జిల్లా పరిషత్ వారికి, సెకండ్ ప్రైజ్ కే.ఎన్.ఆర్.కుమారి, మరియు ఎం.సూర్యకుమారి, జిజిహెచ్ వారికి, 3వ ప్రైజ్ గా ఎం.దుర్గా మరియు వి.శ్రీదేవి వారు బహుమతులు గెలిచి ఉన్నారు. మరియు లెమన్ అండ్ స్పూన్ విభాగము నందు ఫస్ట్ ప్రైజ్ డి.సత్య ప్రసన్న, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, సెకండ్ ప్రైజ్ గా ఎన్. సత్యవేణి, హ్యాండ్లూమ్స్ డిపార్ట్మెంట్, 3వ ప్రైజ్ గా పి. సుబ్రహ్మణ్యేశ్వరి, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్, 4వ ప్రైజ్ ఎన్.కనకదుర్గాదేవి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారు బహుమతులు గెలిచి ఉన్నారు. మరియు మ్యూజికల్ చైర్స్ విభాగము నందు ఐదు ప్రైజులు కేటాయించడం జరిగింది. అందులో ఫస్ట్ ప్రైజ్ కే.సత్య ఉమాదేవి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, 2వ ప్రైజ్ జి.గీతాంజలి, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, 3వ ప్రైజ్ డా. రుక్మిణీదేవి, రంగరాయ మెడికల్ కాలేజ్, 4వ ప్రైజ్ కె.లావణ్య, పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్, 5వ ప్రైజ్ బి.వీరలక్ష్మి, హౌసింగ్ డిపార్ట్మెంట్ వారు బహుమతులు గెలుచుకోవడం జరిగినది. వీరందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు అనగా 8వ తారీకు సాయంత్రం నాలుగు గంటల నుంచి జరిగే సభా వేదిక నందు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్జీజిఓ మహిళా విభాగం అధ్యక్షురాలు బి. సుజాత తెలియజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్జీ జిఓ అధ్యక్షులు గుద్దటి రామ్మోహనరావు మాట్లాడుతూ ఈనెల 8వ తారీకున జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముగింపు వేడుకలకు మహిళా మణులు అందరూ భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ మరియు జిల్లా కార్యవర్గం, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు, కాకినాడ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నవోదయలో మాక్ పార్లమెంట్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో బాల సంసద్ (మాక్ పార్లమెంటు) ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థులు పాల్గొని భారత పార్లమెంట్‌లో ఏ విధంగా పార్లమెంట్ వ్యవహారాలు జరుగుతాయో, అదే విధంగా పూర్తిస్థాయిలో స్పీకర్ నుండి ఎంపిల వరకు ఆకర్షణీయమైన కాస్ట్యూమ్స్‌తో పార్లమెంట్‌ను తలపించేలా కార్యక్రమాలు చేపట్టారు. పదవీ ప్రమాణ స్వీకారాలు, కొత్తగా మినిస్టర్స్ ఇంట్రడక్షన్ ఇంకా మరిన్ని కార్యక్రమాలు, విద్యార్థుల ద్వారా నిర్వహించబడ్డాయని నవోదయ ప్రిన్సిపాల్ కాటా రామకృష్ణయ్య తెలిపారు. దీనికి స్క్రిప్ట్ తయారుచేసి ఆద్యంతం నడిపించిన వి.జగన్మోహన్ (పిజిటి హిస్టరీ), జి.పాపారావు(టిజిటి సోషల్ స్టడీస్) విద్యాలయ ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ సనపల సత్యనారాయణలను ప్రిన్సిపాల్ అభినందించారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ హాల్‌లో ఏపీ జెఎసి అమరావతి కాకినాడ జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుమారు 200 పైగా వివిధ శాఖల ఉద్యోగులు ఈ వేడుకలకు హాజరై వివిధ ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, మున్సిపల్ కమిషనర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి జే.వెంకట్రావు, ఏపీ జేఏసీ జిల్లా సెక్రెటరీ దుర్గా ప్రసాద్, జిల్లా మహిళా విభాగం చైర్ పర్సన్ చల్లా సంధ్యారాణి, జనరల్ సెక్రెటరీ శిరీష ఇతర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళ ఉద్యోగులకు ఏసమస్య ఉన్న అసోసియేషన్ ద్వారా తన దృష్టికి తీసుకుని రావచ్చని లేదా వాట్సాప్ మెసేజ్ ద్వారా నేరుగా వారికే తెలియపరచవచ్చని భరోసా ఇచ్చారు. కాకినాడ కమిషనర్ భావన మాట్లాడుతూ మహిళలు తమ అవకాశాలను అందిపుచ్చుకుంటూ అన్ని రంగాలలోనూ ఎదుగుతూ తమ ఆరోగ్యం, కుటుంబాలను సమర్థవంతంగా నడిపితేనే అది మంచి సమాజానికి నాంది అవుతుందని ఆమె తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాలలోనూ ఎదగడానికి వీలుగా తల్లులు వారి అనవసరమైన భయాలతో కుమార్తెల స్వేచ్ఛకు హద్దులు గీయకుండా వారు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తోడ్పడాలని సూచించారు.

ఏపీ జేఏసీ జిల్లా సెక్రెటరీ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ స్త్రీ లేనిదే మనుగడే లేదని, ఉద్యోగాలను, కుటుంబాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మహిళలందరూ ప్రశంసనీయులని తెలిపారు. కాకినాడ జిల్లా మహిళా విభాగం చైర్ పర్సన్ చల్లా సంధ్యారాణి మాట్లాడుతూ ఏపీజెఎసి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మహిళలకు ఒక ప్రత్యేక స్థానాన్ని ఏపీజేఏసీలో ఇవ్వడం ద్వారా తమకు ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనిదని, మహిళా దినోత్సవం వేడుకలు విజయవంతంగా నిర్వహించడానికి తమను నడిపించిన జిల్లా అధ్యక్షులు పితాని త్రినాథ రావు, సెక్రెటరీ దుర్గాప్రసాద్, ఎస్.రామ్మోహన్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# పోలీసు యంత్రాంగం స్నేహ భావంతో మెలగాలి

**– కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రక్షణ కోరి పోలీస్ స్టేషనుకు వచ్చిన ఫిర్యాదుదారుల పట్ల పోలీస్ యంత్రాంగం స్నేహభావంతో మెలగాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బీ.కృష్ణారావు అన్నారు. శుక్రవారం వార్షిక తనిఖీలో భాగంగా ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ లో రికార్డులు పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి ఫిర్యాదుదారులపట్ల మెలగాల్సిన విధానంపై సూచన చేశారు. అనంతరం డి.ఎస్.పి సుంకర మురళీమోహన్, సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఎస్ఐ ఎస్.రాము లతో కలిసి మహిళా దినోత్సవం సందర్భంగా సచివాలయ మహిళా పోలీసులతో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అలాగే ఉత్తమ సేవలు అందిస్తున్న కానిస్టేబుల్స్ బ్లెస్సింగ్‌కు నగదు బహుమతి అందించారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న పదిమంది వ్యక్తులకు రికవరీ చేసి వారికి అందించారు. వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువ ఉన్నందున సెల్ ఫోన్లు, నగదు, బంగారం వంటి వస్తువులు ఎక్కువగా పోతున్నందున వాటికి తగ్గ పోలీస్ నిఘా ఏర్పాట్లు చేస్తున్నట్లు అలాగే బొబ్బర్లంక పిచ్చుకలంక సమీపంలో సమ్మం ~లో ఎక్కువమంది స్నానాలు చేస్తూ ఉంటారు, ఎంతోమంది ప్రాణా లు పోయిన సంఘటనలు ఉన్నాయి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేస్తున్నట్లు, దీనిపై డి.ఎస్.పి, సీఐ, ఎస్ఐలకు తగు సూచనలు చేశారు. అలాగే ధవలేశ్వరం, బొబ్బర్లంక రొయ్య సీడ్ వ్యాపారుల గొడవలు ఎక్కువగా ఉన్నందున శాంతియుత వాతావరణంలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార కిట్లు, మందులు పంపిణీ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రామకృష్ణ మిషన్ రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం కిట్లు, మందులు పంపిణీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పెద్దగెద్దాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్ఫోసిస్ వారి ఆర్థిక సహాయంతో మాత శిశు సంరక్షణ పథకం ద్వారా గర్భిణులకు, బాలింతలకు, 0.3 సంవత్సరాలు పిల్లలకు 180 పౌష్టికాహార కిట్లు, మందులు పంపిణి చేసినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనంద జి మహారాజ్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ డిస్పెనరీ ఇన్చార్జి స్వామి రఘువీరానంద జీ.మహారాజ్, రిటైర్డ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గుండెమెను రామారావు పెద్దగెద్దాడ, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ ఆర్.వినోద్ కుమార్, కె.శ్వేత దేవి ఈ కార్యక్రమంలో తల్లులుకు, బిడ్డలకు, ఆరోగ్యంపై విలువైన సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో స్వామి రఘువీరనంద జి.మహారాజ్, రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ గుండుమెను రామారావు, రామకృష్ణ మిషన్ క్యాంప్ కోఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, బదిరెడ్డి సూరిబాబు, మాజీ జెడ్పీటీసీ యర్రా వెంకట రామకృష్ణ, రామకృష్ణ సిబ్బంది, ఏ.ఎన్.ఎమ్ లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీ హెూమం



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానం క్షేత్ర పాలకురాలైన శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. వైదిక కమిటీ సభ్యులు పురోహితులు అర్చకుల ఆధ్వర్యంలో జరిపించే చండీ హెూమం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు సుదీర్ఘంగా రెండు గంటలపాటు నిర్వహించారు. పూజలో అన్ని రకాల పండ్లు, పూజా ద్రవ్యాలు కలిపి మూటగట్టి పూర్ణాహుతితో అగ్ని దేవునికి సమర్పించి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.